# కొత్త కాంతి

## కొండముది శ్రీరామచంద్రమూర్తి

రసజ్ఞులకు : ఇది కేవలం కల్పిత గాథ. ఎవ్వరు బుజాలు తడుముకొనవలిసిన పని లేదు. ప్రతి ఊళ్ళోను ఇప్పుడు జరుగుతున్న 'వీరపూజ' లను పురస్కరించుకుని ఈ నాటిక వ్రాయబడింది. దీని ప్రదర్శనానికి రంగస్థలమంటూ ప్రత్యేకంగా అలంకరించబడిన వేదిక ఏది అక్కర్లేదు. ఇందులో స్త్రీ పాత్రలు లేరు. ఉన్న అయిదారుగురు మగవాళ్ళకు మేకప్ అక్కర్లేదు. వీధిలో వసారాలో, నాలుగు రోడ్లమధ్య, పూరిపాకలో ఎక్కడైనా ప్రదర్శించవచ్చు. అయితే ప్రదర్శనకు మాత్రం అనుమతి అవసరం.

పాత్రలు

జేమ్స్
దానయ్యా
పోలీసు పట్టయ్యా
పోలీసు పుల్లయ్యా
సన్నటి మనిషి
లావుపాటి మనిషి

తెర తొలగుతూ తొలగుతూ ఉండగా ప్రయోక్త ప్రవేశించి, గొంతు సవరించుకొంటూ —

లేడీస్ అండ్ జెంటిల్‌మెన్! గుడ్ ఈవినింగ్ టుయు ఆల్! లోపల మహానటులందరు మేకప్ చేసుకుంటున్నారు. జస్ట్ ఏ ఫ్యూ మినిట్స్! ఈ లోపల, టు శాటిస్‌ఫై యు, ఈ నాటకం జిస్ట్ మీకు వినిపిస్తాను. మరి ఇది ట్రెడిషన్ కదా! యస్, కమింగ్ టు ది పాయింట్, ఇప్పుడు మేము వెయ్యబోయే నాటకం కథ, నిజంగా జరిగింది. అవును. నిజంగా జరిగిందే! మనం ఫైట్ చేసి సంపాదించుకొంటున్నాం స్వాతంత్ర్యాన్ని. తిలక్, గాంధీజీ, బోస్, దేశభక్త, నెహ్రాజీ, ప్రకాశం వీళ్లంతా మనల్ని నడిపిస్తున్నారు. అవునా? అవునంటారు మీరు! బట్ ఐ పర్సనల్లీ ఫీల్, మన మూవ్‌మెంట్ తెల్లదొరల మంచితనం మూలాన కూడా కొంతవరకు విజయవంతం అవుతున్నదీ అంటాను. మానవుడు సహజంగా మంచివాడు. అయితే ఆశాబద్ధుడుకూడాను. ఈ ఆశాపాశమే, అతని బ్రతుకు, కుంపటిలో కుసుమం కావటానికి దోహదం చేస్తున్నదీ అంటాను! ఆశను జయించి, ఆశయాన్ని మానవత్వాన్ని ఒకటి చేసుకుని, తెలిసి గలవాళ్ళు తమ జీవితానికి ఒక కొత్త కాంతిని, కొత్త అర్థాన్ని ఇస్తారని అంటాను. మీరు నమ్మటం లేదు కదూ?—నమ్మకపోతే దయచేసి, ఒక్కసారి (ఆగిపోయి) సారీ.... ఎవరు మీరు?

జేమ్స్

(ప్రేక్షకుల మధ్య నించి లేచి అటు ఇటు మెల్లిగా చూస్తూ రంగస్థలం దగ్గిరికి వెడతాడు. ప్రయోక్త చివరిమాట పూర్తి అయీ కాకుండానే తను మాట్లాడడం మొదలుపెడతాడు. మనిషి ఆజానుబాహువు. గుబురుమీసాలు. గుండ్రని ముఖం. తెల్లని ముఖంలో పిల్లికళ్ళు తమాషాగా మెరుస్తుంటాయి. మఫ్టీలో ఉన్నాడు. తెలుగులో కొంత యాస ఉన్నది.) ఎక్స్‌క్యూజ్ మి. ఈ ప్లే, మీరిప్పుడు ప్లే చేయడానికి వీల్లేదు.

ప్రేక్షకుల్లో కొందరు

నాటకం ఆడితీరాలి!

మరి కొందరు

మేమంతా డబ్బులిచ్చాం!

జేమ్స్

ఒక ప్రిజనర్ పారిపోయివచ్చాడు. ఈ హాల్లోకి ఎంటరవుతూండగా మేం చూశాం!

ప్రయోక్త

ఎవరు మీరు? నాటకం ఆపడానికి మీకు హక్కు ఎవరిచ్చారు?

జేమ్స్

ప్రభుత్వానికి హక్కులేమిటి బ్రదర్! ఇట్ ఈజ్ పవర్! ప్లీజ్! నన్నెవరు క్రాస్ చేయకండి. హిజ్ రాయల్ హైనెస్ ది ఎంపరర్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ పేరుమీద ఈ ఆడిటోరియం సెర్చి చేస్తున్నాను. మీరంతా సైలెంట్‌గా ఉండాలి.

((ప్రేక్షకుల్లోనించి: 'ఇది అన్యాయం!' 'డబ్బులిచ్చి గొడవ తెచ్చుకున్నాం!' 'వండర్‌ఫుల్ సింపుల్ ఇంప్రిజన్‌మెంట్'! 'ఆ ప్రిజనర్‌గాడు ఎవడురా, మన ప్రాణాలు తియ్యడానికి?' అంటూ మాటలు.)

జేమ్స్

(మైక్ దగ్గిరికి వెళ్లి) పోలీస్ పట్టయ్యా! కం టు ది డయస్.

ప్రయోక్త

లేడీస్ అండ్ జెంటిల్‌మెన్! అనుకోని ఈ అవాంతర పరిస్థితివల్ల నాటకాన్ని కొంతసేపు వాయిదా వేస్తున్నాం. ఐ సిన్సియర్లీ రిక్వెస్ట్ యు టు ఎక్స్‌క్యూజ్ అజ్.

(పోలీసు పట్టయ్య మెల్లిగా నడిచి స్టేజి దగ్గిరికి వెళతాడు. మనిషిలో ముదురువాలకం. ఫ్రెంచికట్ మీసం. మఫ్టీలో ఉన్నాడు. వయస్సు నలభై—యాభై మధ్య ఉంది. చేతిలో లాటీ) యస్ సార్!

జేమ్స్

పుల్లయ్యేడీ?

పట్టయ్య

బయట ఉన్నాడు సార్!

జేమ్స్

ఏం చేస్తున్నాడు? స్మోక్ చేస్తున్నాడు కదూ?

పట్టయ్య

లేదు సార్!

జేమ్స్

మరేంచేస్తున్నాడు? పిల్లల్ని పెడుతున్నాడా?

పట్టయ్య:

లేదు సార్!

జేమ్స్

ఏమిటి లేదుసార్, నీ మొహం! వాణ్ని పిలు!

పట్టయ్య

(మైకు దగ్గిరికి వెళ్లి) పుల్లయ్యా! ఓ పుల్లయ్యా! దొరగారు పిలుస్తున్నారు. అర్జంటుగా ఇక్కడికి రావాలి.

జేమ్స్

అవును. మన వర్క్ ఫినిష్ అయితే పాపం, వాళ్ళ డ్రామా ఆడుకుంటారు. క్విక్, క్విక్.

పుల్లయ్య

(మెల్లిగా ఈసురోమంటూ వస్తాడు. చేతిలో ఉన్న ఉడకబెట్టిన మైదా పిడత, వాల్‌పోస్టరు ఒక మూలగా పెట్టి చెమట తుడుచుకుంటాడు)

జేమ్స్

ఎక్కడున్నావ్?

పుల్లయ్య

ఇక్కడే ఉన్నా సార్!

జేమ్స్

ఏం చేస్తున్నావ్?

పుల్లయ్య

మా ఆవిడ వచ్చిన తరవాత. కాదుసార్, వచ్చింది సార్ నాటకానికి

జేమ్స్

అయితే!

పుల్లయ్య

దాని వెంట పిల్లలు కూడా వచ్చారు సార్! చంటి పిల్ల ఏడుస్తూంది సార్. ఏడిస్తే దాన్ని బయటికి తీసుకువెళ్లాను సార్!

జేమ్స్

డ్యూటీలో పిల్లలేవిటోయ్? కమాన్, కమాన్, డర్టీ ట్రిక్స్! యువర్ కంట్రీమెన్ ఆర్ ఫుల్ ఆఫ్ ట్రిక్స్! ఏదీ?—ఆ పోస్టర్ అంటించెయ్ ఇక్కడ. ఈలోపల లోపలికి వెళ్లి ఐ విల్ సెర్చ్.

పట్టయ్య • పుల్లయ్య

యస్ సార్.

జేమ్స్

స్టార్ట్. క్విక్! (లోపలికి వెళతాడు)

పుల్లయ్య

వీడెవడో గండర గండడులా ఉన్నాడు మావా!—మన ప్రాణాలు కొరుక్కు తింటున్నాడు.

పట్టయ్య

అల్లుడూ! ఈ తెల్లోళ్లే అంత! డిసిప్లిన్. ఐరన్ డిసిప్లిన్! ఆఁ! ఆఁ! ఆలస్యం అయితే మళ్లీ ప్రాణాలు కొరుక్కు తింటాడు. ఆ కాయితం ఇక్కడ అంటించెయ్.

పుల్లయ్య

మావా! పాపం—ఈ కంపెనీవాళ్లెందో నాటకం ఆడుకుంటున్నారు గందా, సరిగ్గా స్టేజికి మధ్యలో ఈ పోస్టరు అంటించేస్తే బావుంటుందంటావ్? ఆళ్ల ప్రాణం ఉసూరుమందూ?

పట్టయ్య

పిచ్చి పుల్లయ్యా!అని నీ పెళ్లాం పిల్చేది నిన్నందుకే! మనం ఎవళ్లం?

పుల్లయ్య

ఏంది మావా! అట్టా అడుగుతావ్,నేనేదో నోట్లో వేలెడితే కొరకలేనట్టు! అంత ఎర్రి ఎదవ నేంటి? ఆ మాత్రం తెలీదా నాకు?—కానిస్టేబుల్‌గా పదేను సంవత్సరాల మట్టి పనిచేస్తున్నాం!

పట్టయ్య

అది గ్నాపకం ఉంది గందా! మనకు కళ్లున్నా కళ్లుండకూడదు! నోరున్నా, నోరుండకూడదు!

పుల్లయ్య

నాకూ తెల్సు. మనకు చెవులున్నా, చెవులుండ కూడదు!

పట్టయ్య

చెవులే కాదల్లుడూ! మెదడూ ఉండకూడదు యంత్రాలం! ఉట్టి యంత్రాలం! ఎందుకు అని ప్రశ్నించకూడదు. చేసేడమే. పైవాళ్లు చెప్పింది బొమ్మ వాక్యంగా చేసేడమే!

జేమ్స్

(ఎడమవైపునుండి ప్రవేశిస్తూ) ఇంకా డిస్కసింగ్ స్టేజీలోనే? వాట్ ఆర్ దీజ్ డిస్కషన్స్? మాట లెందుకు పనులులేక? పుల్లయ్యా! మాటలాడుతూ కూచుంటే, మనిషి తప్పించుకు పోతాడు! బీయాక్టివ్! హుషారుగా ఉండండి! (కుడివైపుగా వెళ్లిపోతాడు.)

పుల్లయ్య

ఈయన ఇంత కంగారు పడుతున్నాడు, ఎవడంటావ్ మావా ఆ ఖయిదీ?

పట్టయ్య

నువ్వెంతో నేనంత. నాకుమాత్రం ఏం తెలుసూ? భయంకరాచారి బాంబుకేసులోవాట్ట!మొన్నసాయంత్రం పెట్టార్ట జయిల్లో, ఇవ్వాళ పొద్దున్న కల్లా తప్పించు కున్నాడు! అతగాడయ్యా మొనగాడంటేను!!

పుల్లయ్య

(ప్రకటన పత్రం విప్పి,దానికి మైదా రాసి,ఒకచోటు చూసుకుని అంటించేస్తాడు. దాన్ని చదువుతూ) నల్లని కళ్లు(కళ్లు నల్లగా ఉండక పచ్చగాఉంటయ్యా?) నల్లని జుత్తు (బాగానే ఉంది. ఇదీ ఓ విశేషమే) అంద మైన కోలమొహం. (కోలమొహం ఎప్పుడూ అందంగానే ఉంటుంది. మా ఆవిడిది కోలమొహం కాదూ?) ఎత్తు అయిదడుగుల ఆరంగుళాలు (మనదేశంలో అందరు అంతేగా) కుడిచెంపమీద అంగుళం పొడవున కత్తికాటువల్ల ఏర్పడిన మచ్చ. (ఇది బావుంది. ఈ గుర్తుతో ఇట్టే పట్టేసెయ్యవచ్చు ఇంతలావు మగాణ్ణైనా!) పట్టయ్యా!

పట్టయ్య

ఏవిటంటావ్?

పుల్లయ్య

అసలు, మనవాళ్లు అంతమంది కాపలా ఉంటావుగదా అక్కడ, ఎట్లా తప్పించుకున్నాడంటావ్?

పట్టయ్య

అందుకే నిన్ను పిచ్చి పుల్లయ్యా అంట! మన వాళ్లే కాపలా ఉంటే, మనవాడు తప్పించుకోడానికేం?

పుల్లయ్య

(చదువుతూ) పట్టుకున్నవారికి, లేదా అతన్ని గురించిన నిజమైన సమాచారం ప్రభుత్వానికి ఇచ్చినవారికి వెయ్యి రూపాయలు బహుమానం... అమ్మ బాబోయ్. వెయ్యి రూపాయలే!

పట్టయ్య

అవును. అతని తల ఖరీదు వెయ్యి రూపాయలు!

పుల్లయ్య

మావా! అతన్ని నేనే పట్టుకుంటాననుకో.

పట్టయ్య

పట్టుకోవాలేగాని, నీకు ప్రమోషన్ గ్యారంటీ.

పుల్లయ్య

అవును మావా! ఉత్తి కనిస్టేబుల్ని కాస్తా, హెడ్డు కనిస్టేబుల్ అవుతాను. అందరు వంగి వంగి దణ్ణాలు పెడుతూ, 'గుడ్ మార్నింగ్ సార్', 'సార్, ఇప్పుడే వస్తాను సార్, పర్మిట్ చేయండి సార్!''అంటూ ఉంటే, మా ఆవిడ...

పట్టయ్య

పుల్లయ్యా!—పగటి కలలు కనేవాళ్లు, ఇంటో, ఆడదానికి కూడా అలుసే.

జేమ్స్

(వస్తూ) ఆక్కడా లేడు మనిషి! ఆడిటోరియంలో ఉంటాడా?... వెతికితే ఈ గుంపు ఊరుకుంటుందో లేదో? వాట్ షల్ ఐ డు?—ఏవిటి?—పోస్టరు అంటించేశారా?—గుడ్. వెరీ గుడ్. పుల్లయ్యా...

పుల్లయ్య

అయ్యా!

జేమ్స్

నువ్వు వెళ్లి ఈ హాలుకు వెనకాల పక్కంతా వెతికిరా! జాగర్త. ఆ ప్రిజనర్ డార్క్‌నెస్‌లో దాగిఉండవచ్చు! వెళ్లు!



బాపూజీ అహింసాయుధాలు

కత్తిరింపు చిత్రం—కోతా సీతామహాలక్ష్మి (కోసూరు)

పుల్లయ్యా

సా...ర్!

జేమ్స్:

యా...స్!

పుల్లయ్య

పట్టయ్యను పంపించండి సార్.

జేమ్స్

నువ్వు?

పుల్లయ్య

వాడు హాల్లోనే ఉన్నాడన్నారు కదా సార్! నేనిక్కడే ఉండి వాణ్ణి పట్టుకుంటాను సార్! పట్టుకుంటేనే కాని నాకు ప్రమోషన్ రాదు కద సార్? పెళ్లాం బిడ్డలున్నవాణ్ణి సార్. సార్...సార్... ఆ ఛాన్సు నా కిప్పించండి సార్!

జేమ్స్

నో. నో. ఆ ప్రిజనర్ని నేను పట్టుకుంటాను

పుల్లయ్య

యస్. సార్.

జేమ్స్

పట్టయ్యా! నువ్వు హాలు వెనక్కి వెళ్లి వెతుకు! పుల్లయ్యా నువ్వు ఆడియన్సులోకి వెళ్లి అనుమానంగా ఉన్నవాళ్లని పట్టుకురా. బీ కేర్‌ఫుల్!—లేడీస్ దగ్గిర జాగర్త!

పుల్లయ్య

సార్!—వాడు ఒకవేళ ఆడవేషంలో ఉంటే?

జేమ్స్

మేని. అయినా అతగాడికిప్పుడు అర్జంటుగా, శారీ అండ్ బ్లౌజ్ ఎక్కడ దొరుకుతాయి? టు బి ఆన్ ది సేఫ్ సైడ్, మీ మిసెస్ ఉందన్నావుగా ఇక్కడ, టేక్ హర్ హెల్ప్.

పుల్లయ్య

మా ఆవిడా అండి! తను హెల్ప్ చేయదండి. నన్నే హెల్ప్ చేయమంటుందండి!

జేమ్స్

గో. గో. యూ హెన్‌పెక్డ్ హజ్బెండ్!! ఏం పట్టయ్యా?

పట్టయ్య

వెతుకుతున్నాసార్. (ఇద్దరూ వెళ్లిపోతారు, శాల్యూట్ చేసి.)

జేమ్స్

డర్టీ జాబ్! ప్రిజనర్స్‌ని జైల్స్‌లో ఉంచలేని గవర్నమెంట్, వాళ్లని ఎందుకు అరెస్ట్ చెయ్యాలి? ఇక్కడినించి వైట్‌మెన్, క్విట్ చేయవలసిన టైం వచ్చింది. ఈ మాట నేను చెబితే ఎవడు వింటాడు? తెల్లవాణ్ణి. జాబ్ చేస్తున్న వాణ్ణి. గవర్నమెంట్‌కు ఎగెనెస్ట్‌గా నేను మాట్లాడకూడదు. ఇండియన్స్‌ను పట్టుకోమంటే పట్టుకోవాలి. షూట్ చెయ్యమంటే చెయ్యాలి. ఐ యామ్ ఎ పపెట్. ఈ మట్టి బొమ్మకు ఆంబిషన్ ఉన్నది, సోల్ లేదు. ప్రమోషన్సు, బహుమతులు, పొగడ్తలు, వెరీ గుడ్‌నెస్—వీటిని తింటూ బ్రతుకుతున్నాను. ఇప్పు డీ ప్రిజనర్‌ను పట్టుకోకపోతే నన్నొక కవర్డ్ అంటారు, ఇన్‌కేపబుల్, ఇన్‌ఎఫిషియంట్ అంటారు. నాకు మనీ కావాలి?—మ...నీ...! దోజ్ థౌజెండ్ రుపీస్ ఆ పూర్ పుల్లయ్యకు ఎంతో ఉపయోగం. అయినా, హూ కెన్ ఐ ఎలా హివ్. ఇట్ లూక్స్ ఇంపాసిబుల్!

సన్నటి మనిషి

(ప్రేక్షకుల్లోంచి పరిగెత్తుకువచ్చి స్టేజి మీదకు దూకుతాడు సన్నటి మనిషి. చింపిరి జుత్తు. లోతు కళ్లు. మాసిన ధోవతి. చినిగిపోయిన బనీను. వస్తూనే డిటెక్టివ్ కాళ్లమీద పడిపోయి) మహాప్రభో! నన్ను మీ వాళ్లు చంపేస్తున్నారు, మహాప్రభో! నే నే పాపము ఎరగను, మహాప్రభో! నాకు జైలంటే మహాభయం, మహాప్రభో! నేను జైలు పక్షిని కాదు, మహాప్రభో! కరుణించి కాపాడు!

జేమ్స్:

ఎవరు నువ్వు?

సన్నటి మనిషి

నా పేరు ఎందుకులెండి దొరా! సన్నగా ఉన్నోణ్ణి! సన్నోడా అని పిలవండి. కాయకష్టంచేసి బతికేవాణ్ణి. కట్టుకున్న పెళ్లాన్ని ఉసురు పెట్టకండి దొరా! కన్న కొడుకుల్ని ఏడిపించకండి దొరా!

జేమ్స్

ఏం జరిగింది నీకు?

సన్నటి మనిషి

పోలీసు పుల్లయ్యా నన్ను పట్టుకున్నాడు బాబు! నాను జయిల్లోంచి పారిపోయొచ్చినానంటాడు బాబు! ఒక్క పెళ్లాం మొగుణ్ణి బాబు — నన్నొగ్గీసేండి.

జేమ్స్

ఐసీ! ... వెల్... యూ కెన్ గో. వెళ్లిపోవచ్చు నువ్వు.

(సన్నటి మనిషి కర్టెన్ సైడులోకి వెళ్లిపోతాడు. అతను వెళ్లీ వెళ్లకుండానే ఒక లావుపాటి మనిషి దూరంగా) ప్రిజనర్, అతనేనా? — నో. ఐ డోన్ట్ బిలీవ్. హి ఈజ్ ఎ హీరో. ఫ్రీడమ్ ఫైటర్! పేట్రియాట్. లైఫ్ అంటే లవ్ చేస్తూనే చనిపోతాడు. ఓహో! నువ్వెవరు?

లావుపాటి మనిషి

(స్టేజి మధ్యకు వస్తాడు. ఇన్‌షర్టులో ఉంటాడు. నలిగి ఉన్న దుస్తులు. నోట్లో సగం వరకు కాలిన సిగరెట్) నేనే ఆ పారిపోయిన ఖయిదీని!

జేమ్స్

యూ?

లావుపాటి మనిషి

అవును నేనే. ఇక్కడ ఇంత మంది నా కోసం ఇట్లా జెయిల్లో ఖయిదీల్లా ఉండడం నాకేం బాగా లేదు. అందుకని నన్ను నేనే ఆఫర్ చేసుకుంటున్నాను.

జేమ్స్

మై డియర్ సూడో ప్రిజనర్! అక్కడే పొరపాటు పడ్డావ్. మా ఖయిదీకి ఇంగ్లీషు రాదు. (లావుపాటి మనిషి తెల్లబోతాడు.) పైగా నీకు ఎడమ చెంపమీద మచ్చలేదు. చెప్పు. హూ ఆర్ యు?

లావుపాటి మనిషి

నేను ... నేను ... నేనే! నన్ను అరెస్టు చేయండి. ఇల్లుకన్నా జైలే బావుంటుంది!

జేమ్స్:

మై డియర్ యంగ్ మాన్! జైల్లో నీ లాంటి వాళ్లకు ప్లేస్ లేదు.

లావుపాటి మనిషి

అవును. నా కెక్కడా ప్లేస్ లేదు. నా డిగ్రీ దండగ. ఉద్యోగం లేని వాణ్ణి, కానీ సంపాదించలేని వాణ్ణి. మా అమ్మ మొహం ఇంక చూడలేను.

జేమ్స్

ఐ సీ! నువ్వు గ్రాడ్యుయేట్‌వి! ! నీకు జాబ్ కావాలి. అంతేనా?

లావుపాటి మనిషి

అవును. (ఆశగా) మీ రిస్తారా?

జేమ్స్

ఇస్తే జైలుకు రావడం మానేస్తావా?

లావుపాటి మనిషి

మా అమ్మకోసమైనా మానేస్తాను.

జేమ్స్

ఉద్యోగంలేకపోతే చచ్చిపోయే నువ్వేం మనిషివి! సరే! కొంచెం సేపుండి నన్ను కలుసుకో.

లావుపాటి మనిషి

ఎక్కడ?

జేమ్స్

ఇక్కడే. మా ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ అయ్యేదాకా బయట వెయిట్ చెయ్!

లావుపాటి మనిషి

అంతకన్నానా? ఎంత మంచివాళ్లు మీరు!

(వెళ్లిపోతాడు)

> స్వాతంత్ర్యం వస్తే సౌశీల్యం మన గలుగుతుందా?
>
> —లా మార్టిన్

జేమ్స్

ఓ మై బ్యూటిఫుల్ ఇండియా! వీళ్లా నీ సన్స్! నే నేం హెల్ప్ చెయ్యగలను వీళ్లకు?—వీళ్లకొక కరేక్టర్ లేదు. కల్చర్ లేదు. కంపానియన్‌షిప్ లేదు. మేము రెండు వందల సంవత్సరాలనుంచి వీళ్లకు నేర్పింది స్లేవరీ! అట్టర్ స్లేవరీ! వీళ్లకు ఎప్పుడు వస్తుంది మెంటల్ ఇండిపెండెన్స్? — మేము ఈ దేశం నుంచి వెళ్లిపోతే — అప్పుడు వస్తుందా?...

దానయ్య

(ప్రవేశిస్తూ) తప్పకుండా వస్తుంది. (మనిషి మధ్య వయస్కుడు. మొహం నిండా మచ్చలు. రెండు చెంపల మీదా గాట్లు. కొనతేలిన ముక్కు. చిందర వందరగా ఉన్న జుత్తు. ధోవతి, జుబ్బా, పైన ఉత్తరీయమూను.)

జేమ్స్

ఎవరు నువ్వు?

దానయ్య

భారతీయుణ్ణి.

జేమ్స్

ఇక్కడి కెందుకు వచ్చావ్?

దానయ్య

నేను రాలేదు. మీరే రప్పించారు.

జేమ్స్

అంటే?

దానయ్య

మీ తాబేదారు పోలీసు వట్టయ్యని అడగండి.

జేమ్స్

పారిపోయిన ఖయిదీ మీరే అనుకున్నాడులా ఉంది!

దానయ్య

అవును. దేశంలో ఉన్న ముప్పైకోట్ల మంది మీకు ఖయిదీలుగానే కనిపిస్తారు.

జేమ్స్

నో. నో. నో. యూ ఆర్ థరోలీ మిస్టేకెన్. ఉయ్ బిలీవ్ ఇన్ ఈక్వాలిటీ, లిబర్టీ అండ్ ఫ్రెటర్నిటీ.

దానయ్య

క్షమించాలి. నా అభిప్రాయాలు వేరు.

జేమ్స్

సొంత అభిప్రాయాలున్న మనుషుల్ని నేను లైక్ చేస్తాను.

దానయ్య

మీరు తెలుగు బాగా మాట్లాడుతున్నారు. మధ్యలో ఆ ఇంగ్లీషు మాటలు చేరుస్తారెందుకు?

జేమ్స్:

ఫాదర్ ఇంగ్లీషు వాడు కాబట్టి.

దానయ్య

అయితే మీరు...?

జేమ్స్

అవును. ఆంగ్లో ఇండియన్‌ని. ఇండియాలో పుట్టాను. ఇంగ్లండ్‌లో ఓ పబ్లిక్ స్కూల్లో పెరిగాను. మళ్లీ ఇండియాకు వచ్చాను. పొయెట్‌ని అవుదామనుకున్నాను. డిటెక్టివ్ నయ్యాను. మనుష్యుల్ని ప్రేమించడం నా కిష్టం. చంపమని గవర్నమెంట్ నాకు చెబుతున్నది. ఒక ఖయిదీ పారిపోయినాట్ట! పట్టుకోమని నాకు స్పెషల్ పవర్స్ ఇచ్చారు.

దానయ్య

మీరు క్షమిస్తే ఒక మాట అడుగుతాను.

జేమ్స్

యస్. యస్.

దానయ్య

ఆ ఖయిదీని పట్టుకున్నందువల్ల మీ కేమిటి ప్రయోజనం?

జేమ్స్

(ఆలోచిస్తూ) అవును?...వాట్ ఈజ్ ది ఎడ్వాన్టేజ్!!... ప్రమోషన్... థౌజెండ్ రుపీస్ ప్రైజ్.

దానయ్య

వెయ్యి రూపాయలు!! .... మా దేశంలో ఉన్న సిరిసంపదలే మా బానిసత్వానికి కారణమయ్యాయి! మా మతాన్ని నాశనం చేశారు. మా భాష కలుషితం చేశారు. మా మేథను మ్లేచ్ఛ భావావృతం చేశారు. ఇంకా మీకు మాపై కోపం చల్లారలేదు. రూపాయలు కావాలి. ప్రమోషన్లు కావాలి. ఇవన్నీ మా శవాల మీదనుంచి నడిచిపోతూ మీరు సంపాదించుకోవాలి. మా రక్తపు ఏరుల్లోంచి నడిచి మీ స్వర్గాన్ని చేరుకోవాలి!

జేమ్స్

కంప్లీట్లీ మిస్టేకెన్! మేం శాంతికోసం నిలబడుతున్నాం!

దానయ్య

కాదు. శాంతి కపోతం రెక్కలు తెగి విలపిస్తుంటే, కింద మంటపెట్టి వికటంగా నవ్వుతున్నారు.

జేమ్స్

బ్రదర్! నీ మొహంలో కోపం చూస్తే నాకు నవ్వు వస్తుంది.

దానయ్య

అవును. ఒకడి ఏడుపు చూచి నవ్వగలవాణ్ణి ప్రపంచంలో ఏ సంఘటనా కదల్చలేదు.

జేమ్స్

కాదు బ్రదర్! నా బ్లడ్ పంచుకుని పుట్టిన సొంత తమ్ముడు ఒకడు ఉండేవాడు. వాడూ, ఎవ్వరి సింబల్, నీలాగే మాట్లాడేవాడు.

దానయ్య

అల్లాగా!

జేమ్స్

ఎందుకులే! అదో పర్సనల్ స్టోరీ.

దానయ్య

మీకు అభ్యంతరం లేకపోతే నా కది వినాలని ఉంది.

జేమ్స్

వాడికి ఇండియా అంటే ఎంత ప్రేమని!! అప్పుడు మీ లీడర్ కరంచంద్ గాంధి సౌత్ ఆఫ్రికాలో ఉన్నాడు. ఆయన్ని చూసి మా బ్రదర్ అనే వాడు 'ఇండియన్స్ అందరూ సెయింట్స్‌ట 'అని. ఆయన దగ్గిరికి వెళ్లాడు వాడు. ఆయనతోనే ఉన్నాడు.

దానయ్య

ఎంత అదృష్టవంతుడు!!

జేమ్స్

ఓ రోజున వాణ్ణి తెల్లవాళ్ళే కాల్చేశారు! రీజన్ తెలుసా?— బ్లాకీస్‌తో తిరుగుతున్నందుకు! చనిపోయే ముందు ఓ లెటర్ రాశాడు.

దానయ్య

ఏమని?

జేమ్స్

"బ్రదర్! నువ్వు గాంధీజీని చూడకపోతే మానె, ఆయనంటే నీకు లైకింగ్ లేకపోతే పోయె, ఇండియాకైనా వెళ్లు. అక్కడే ఉద్యోగం చెయ్. ఆ గాలి పీల్చు, ఆ నీళ్లు తాగు, నువ్వు హెవెన్‌లో ఉంటావు" అని.

దానయ్య

ఎంత మంచివాడు!!

జేమ్స్

అవును! హి ఈజ్ ఎనైస్ బాయ్. (కళ్లలో నీళ్లు) వాడు పోయిన తరువాతనే, ఇక్కడికి వచ్చి...

దానయ్య

ఏమనిపిస్తుంది మీ కిక్కడ?

జేమ్స్


ఇట్ ఈజ్ ఎ హెల్! హంగర్, డిసీజ్, సూపర్‌స్టిషన్, ఫియర్, పావర్టీ అన్నీ ఉన్నాయి ఇక్కడ.

దానయ్య

అయితే మళ్లీ మీ తెల్లదేశానికే వెళ్లిపోవచ్చుకదా!

జేమ్స్

ఆఫ్‌కోర్స్! వెళ్లవచ్చు? బట్ మై బ్రదర్స్ లెటర్... నా తమ్ముడి ఉత్తరం...



ఏకాంతం

చిత్రం—కె. శేషగిరిరావు (విజయనగరం-1)

దానయ్య

అయ్యా! డిటెక్టివ్ గారూ! మీరు మా దేశాన్ని సరిగా అర్థం చేసుకోలేదు. వడిలిన ఆకు చూసి అదే పువ్వు అనుకుని భ్రమపడుతున్నారు.

జేమ్స్

నేను తెలుసుకున్నది మీకు చెప్పాను.

దానయ్య

కాని, మీకు తెలియనివి చాలా ఉన్నాయి.

జేమ్స్

ఏమిటవి?

దానయ్య

మా ప్రజలకు దేవుడంటే భయం. అయినా పాపాలు చేయడం మానరు. నరకం అంటే భయం. అయినా మనుషులు అప్పుడప్పుడు రాక్షసులు అవుతారు. ఉత్తర జన్మలంటే ఎంతో నమ్మకం. అయినా గొంతుకలు కత్తిరించుకుంటారు. వీళ్ల ద్వంద్వాలు. ఈ ద్వంద్వ

(తరువాయి 58 వ పేజీలో)




ఎంబ్రోసియా

హఠాత్తుగా వచ్చే అతిథులకు - 'మధురానందం' ఇస్తుంది!

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలు పెరిగి, వ్రేళ్ళు పాతుకుపోయి పాదము నేలపై బెట్టలేక రాళ్ళు తగిలిన త్రుళ్ళిపడువారు పైపూతగా వాడినచో వ్రేళ్ళతో సహా మాయంచేయగల సంజీవి వెల పోస్టు ఖర్చులతో రు. 5—50 న. పై.

కొక్కోకము చిత్రపటములుగలది రు.1—50
తెలుగు హిందీ స్వయంశిక్ష రు. 4—50
తెలుగు ఆంగ భాషాబోధిని రు. 5—00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో
8, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు-1

దయచేసి కాలం, ధనం వృథాచెయ్యకండి! కాని,

గ్రాండ్ డ్రసెస్

తో గుమ్మగా ఉండండి.

GRAND DRESSES

- ఉత్తమమైన గుడ్డలు
- ఉత్తమమైన కుట్టుడు
- ఉత్తమమైన రూపు

దేశమంతటా లభిస్తున్నవి

ఫోన్: 51716 తంతి:

గ్రాండ్ డ్రసెస్
ఆదం సాహెబ్ వీధి
మద్రాసు—13.


# కొత్త కాంతి

(15 వ పేజీ తరువాయి)

బుద్ధి మీరే నేర్పారు. మా వాళ్లను నడిచే నీడల్ని చేశారు. ఇప్పుడు వీళ్ళ భయాలకు ప్రతిమూర్తులు! జాలిపడవలసిన దేవతలు!

జేమ్స్:

హియర్! హియర్! బ్యూటిఫుల్ డిఫెన్స్.

దానయ్య:

నేను వాదనకోసం రాలేదు. మిమ్మల్ని కాదనగల శక్తి నాకు లేదు. ముద్దాయిగా వచ్చాను. ఆదరించి కొన్ని క్షణాలు నాతో మాట్లాడారు. ఎంతో అదృష్టవంతుణ్ని. మిమ్మల్ని చూసి, నా మనస్సు మార్చుకుని వెళ్లిపోతున్నాను.

జేమ్స్:

ఎక్కడికి?

దానయ్య:

ఎక్కడికని చెప్పను? దారినపోయే దానయ్యను. ఇల్లు వాకిలి లేనివాణ్ని. అందరిలా బ్రతకనివాణ్ని. నేను వెళ్లిపోవచ్చునా? అనుమతిస్తారా?... నాపై మీకు నమ్మకం...

జేమ్స్:

ఏమనుకుంటున్నారు?

దానయ్య:

ఉందనుకుంటున్నాను.

జేమ్స్:

కరెక్ట్! నీ మీద నాకు నమ్మకం ఉంది. యూ సీమ్ టు బి ఏ జెంటిల్‌మన్.

పట్టయ్య:

( ప్రవేశిస్తూ ) సార్... సార్...

జేమ్స్:

ఏమిటి?

పట్టయ్య:

దొంగ దొరికాడు సార్!

జేమ్స్:

వాట్? దొంగ! థీఫ్?— హూ ఈజ్ హి?

పట్టయ్య:

వాడే సార్! ఆ దగుల్బాజీ వెధవ! పారిపోయిన ఖయిదీ.

జేమ్స్:

పొలిటికల్ ప్రిజనర్ని, నీ దేశంవాణ్ని నా ఎదట ఎబ్యూజ్ చెయ్యడానికి నీకు సిగ్గు వెయ్యడం లేదూ? డోన్ట్ బీ సిల్లీ.

పట్టయ్య:

యస్ సార్!

జేమ్స్:

ఏడీ?— ఆ ప్రిజనరేడీ?

పట్టయ్య:

ఇక్కడే ఉన్నాడు సార్! నా వెనకనే ఉన్నాడు! హాలు వెనకాల చీకట్లో నుంచుని, ఆడవాళ్ల గేటు వైపు తొంగి తొంగి చూస్తూంటే, ముక్కు పట్టుకుని లాక్కు వచ్చాను. ( వెనక్కి చూసి, కనిపించక ) అరె, లేడు సార్, మాయగా ఉందే!—( కర్టెన్‌లోకి వెళ్లి ) రాస్కెల్! ఇక్కడున్నావా?— రా, దొరగారి దగ్గిరికి. రారా వెంగళప్పా!

సన్నటి మనిషి:

మహాప్రభో! మళ్లీ ఈ పోలీసాయన నా ప్రాణాలు కొరుక్కు తింటున్నాడు, మహాప్రభో! నేను ఏ పాపమూ ఎరగనన్నా, నా ఉసురు పోలీసులు ఇట్లా పోసుకోడం బాగులేదు, మహాప్రభో! ధర్మప్రభువులు తెల్ల ప్రభువులు, మహాప్రభో! నన్ను రక్షించండి, మహాప్రభో!

జేమ్స్:

దిస్ మేన్?— నాకు తెలుసు ఇతను. పట్టయ్యా! అతన్ని వదిలిపెట్టు!

పట్టయ్య:

( నీరసంగా ) యస్ సార్!!

జేమ్స్:

అతనికి కుడి చెంపమీద మచ్చ ఉందా? (దారిన పోయే దానయ్యను చూస్తూ ) ఓహో! యు హేవ్ టు మార్క్స్ ఆన్ టు చీక్స్!

సన్నటి మనిషి:

మహాప్రభో! నేను కాదు. అతనే అయి ఉంటాడు మీకు కావలిసిన మనిషి.

జేమ్స్:

డోన్ట్ బి సిల్లీ!

పట్టయ్య:

ఓరేయ్! దొరగారికి కోపం వస్తే మనిషి కారు. నోరు మూసుకో!

సన్నటి మనిషి:

చిత్తం మహాప్రభో!

దానయ్య:

ఏమయ్యా?— నేను ఎవరిని అని నీ అభిప్రాయం?

సన్నటి మనిషి:

నువ్వు నాకు తెలీకేం?—ఆ రోజు బాంబు పట్టుకుపోతూ, పోలీసులకు భయపడి మా దొడ్లో దాక్కున్న వాడివి నువ్వు కాదూ? అమ్మ బాబోయ్! నువ్వు గుండెలు తీసిన బంటువి!!

జేమ్స్:

కారీయింగ్ బాంబ్స్? ( పిస్తలు తీసి పట్టుకుని ) చెప్పు!—నువ్వు ట్రెయిటర్‌వా?— సూర్యుడు అస్తమించని మా మహా సామ్రాజ్యానికి ఎగెనెస్ట్‌గా వర్క్ చేస్తున్నావా?— పట్టయ్యా! నువ్వు ఈ సన్నటి మనిషిని తీసుకుని స్టేషనుకు వెళ్ళు! మనకు విట్‌నెస్‌గా కావాలి?

పట్టయ్య:

యస్ సార్! రారా!

సన్నటి మనిషి:

పోలీస్ స్టేషనుకా?

పట్టయ్య:

లేకపోతే అత్తవారింటి కనుకున్నావా?

సన్నటి మనిషి:

( ఏడుస్తూ ) మంచివార్త చెప్పాను కదా, మెచ్చి ఏదన్నా మంచి బహుమతి ఇస్తారనుకున్నాను.

దానయ్య:

ఎంత అమాయకుడివి !!

పట్టయ్య:

ఆ! ఆ! ద్రోహిని ఇంట్లో దాచుకున్నందుకు మంచి బహుమతే ఇస్తారు. పద పద.

( ఇద్దరూ వెళ్ళిపోతారు. )

జేమ్స్:

చెప్పు. ఎవ్వరు నువ్వు?

దానయ్య:

ఇందాకనే చెప్పానుగా?—దానయ్యను, దారినపోయే వాణ్ణి.

జేమ్స్:

డోన్ట్ స్పీక్ వైట్ లై? ఇంకా సీక్రెట్ ఎందుకు? నువ్వే ఆ ఖయిదీవి!! ( పోస్టర్ చదువుతూ ) నల్లని కళ్ళు. అవును. నీ కళ్ళూ నల్లగానే ఉన్నాయి! నల్లని జుత్తు. నీ జుత్తూ నల్లగానే ఉంది. అందమైన కోల ముఖం. ఎత్తు అయిదడుగుల ఆరంగుళాలు. నువ్వూ అంతే ఉంటావు. నిజం చెప్పు? ( పరిశీలనగా చూస్తూ, అతని దగ్గిరగా వెళ్ళి, చెంపమీద కర్చీఫ్‌తో ఆ మచ్చ తుడిచి ) దట్స్ ది పాయింట్! ఆ మార్క్సులో ఒకటి దొంగ మచ్చ! నో డౌట్, నువ్వే ఆ ఖయిదీవి. హాండ్స్ అప్!!

దానయ్య:

ఇంకా ఎందుకు దాపరికం? మానవుడికి మృత్యువు అనుభవంలోకి వచ్చేది ఒక్కసారే! నాకు మరణ భయం లేదు! భరత మాత గౌరవ పునరుద్ధరణానికి జరుగుతున్న ఈ మహా యజ్ఞంలో ఒక సమిధను అవుతాను.

జేమ్స్:

( దానయ్యవేపు నిశితంగా చూస్తూ )
నీ పేరేమిటి?

దానయ్య:

రంగయ్య, రామయ్య, రమణయ్య, వెంకయ్య, దానయ్య! అన్ని పేర్లూ నావే! బ్రిటీష్ వాళ్ళ గుండెల్లో నిద్రపోవడమే మా ధ్యేయం. భరత మాత చరణ మంజీరాల ఘలంఘలలు మాకు మేలుకొలుపులు పాడతాయి. భరత ధరిత్రి కన్నుగవ వెలార్చే చలువ వెన్నెలల పంట, పాలంగా పాడి పరవశించిపోతాం. నా సోదరులన బానిసలను చేసిన దేశాన్ని, నా నడిగడ్డపై తన బావుటా ఎగరవేసిన వాణ్ణి సహించలేనివాళ్ళం.

జేమ్స్:

షర్‌ర్... షర్‌ర్... షర్‌ర్... ఈ దేశానికి మాటలే ప్రాణాలు. నో యాక్షన్, ఓన్ లీ అక్షన్...ఇలా నాలిక తెగ వాగుతున్నందుకు...

దానయ్య:

కాలుస్తావా? అంతకంటే మరేం చేయగలవ్ ? ఆశాబద్ధుడవు! అధికార మదాంధుడవు!

పుల్లయ్య:

( ప్రవేశిస్తూ ) సార్...సార్...ఎవ్వరు కనిపించలేదు సార్! సా ... ( ఆగిపోతాడు. )

జేమ్స్:

పట్టుకో అతన్ని.

దానయ్య:

దగ్గిరకి రాకు! సోదర భారతీయుడవు! స్వజనంలోని వాడవు! ప్రాణాలపై ఆశ గలవాడవు! (వెనుకనుంచి లావుపాటి మనిషి వస్తాడు. మెల్లిగా వచ్చి దానయ్యను వెనకనుంచి బంధించివేస్తాడు. అది చూసి పోలీసు పుల్లయ్య, జేమ్స్ దగ్గరికి వచ్చి)

పుల్లయ్య:

సార్... సార్... హాండ్ కఫ్స్ ఇయ్యండి సార్ ...

జేమ్స్:

ఫూల్! నీ దగ్గిర లేవా?

పుల్లయ్య:

తీసుకురాలేదు సార్... మరిచిపోయాను. ఎక్స్‌క్యూజ్ మి సార్...

జేమ్స్:

ఇడియట్! ఆ కర్చీఫ్‌తో కట్టేసెయ్!!

దానయ్య:

ఈ చేతులే మీర కట్టేస్తున్నారు. కాని, నా మనస్సును కట్టివెయ్యలేరు! — నా మాట కట్టివెయ్యలేరు!

జేమ్స్:

డోన్ట్ టాక్! నువ్వు ఒక ప్రిజనర్‌వి! రాజద్రోహివి!

దానయ్య:

రాజా...! మాకు రాజులేని ప్రజల రాజ్యం కావాలి. పూర్వీకుల ధర్మ జలంతో తడిసి పునీతమైన విశాలదేశం మాది. ఇక్కడ నిరాకు లేని హక్కు మీరు తెచ్చుకున్నారు. గోవుల్లాంటి ప్రజలను కసాయివాళ్ళలా పీల్చుకు తింటున్నారు!

జేమ్స్:

మాట్లాడితే షూట్ చేస్తాను.

లావుపాటి మనిషి:

అన్నం పెట్టిన వాడికి విషం పెట్ట దలుస్తున్నావు! మనకు విద్య చెప్పించారు. ఉద్యోగాలిచ్చారు. నాగరికత నేర్పారు.

దానయ్య:

మనిషిలోని మనస్సుకు మాయ కప్పారు. చిలుకకు మాటలు నేర్పి, పంజరంలో బంధించారు. మన కుండల్లో నీళ్ళు మనకు తాగమని, మహారాజ పదవి వాళ్ళు అందుకున్నారు.

లావుపాటి మనిషి:

మాట లెందుకు? నేరం నిరూపించి, నిన్ను ఉరికంబం



తల్లీ బిడ్డలు

చిత్రం—ప్రేమచంద్రగోస్వామి (జయపూర్)

ఎక్కించినప్పుడు, నీకీ బింకం ఎంతవరకు ఉంటుందో నేను చూస్తాను.

దానయ్య:

నువ్వూ నా దేశం వాడివేనా?

లావుపాటి మనిషి:

నాకు ఉద్యోగం ఇచ్చి, నా బ్రతుకు నిలుపుతానన్న పెద్దమనిషికి నేను అన్యాయం చెయ్యను!

జేమ్స్:

వెరీ గూడ్!

•ఇప్పుడు లావుపాటి మనిషి ముందుగా, ఎడమవేపు ద్వారం దగ్గిరగా ఉన్నాడు. మధ్యగా పోలీసు పుల్లయ్య, పుల్లయ్యకు జేమ్స్‌కు మధ్యగా దానయ్య. దానయ్య చేతి కట్టుతోనే, సమయం చూసుకొని కాలితో జేమ్స్ చేతిలోని పిస్తలును ఒక తన్ను తన్నాడు. పిస్తలు కింద పడుతుంది. కొంతసేపు పెనగులాట. చేతులు కట్టే

ఉండగానే ఆ పిస్టలు అతనికి దొరుకుతుంది. అతను అది వాళ్ళవేపు గురిపెట్టాడు*

దానయ్య:

ఊఁ! చేతులెత్తండి! త్వరగా! పోలీసూ, సాహసం చెయ్యబోకు. ఎవరూ సాహసం చెయ్యవద్దు! (అందరు చేతులెత్తుతారు) జేమ్స్‌గారూ! నే నిప్పుడు మిమ్మల్ని చంపగలను. నా దేశీయులను ఎంతమందిని అన్యాయంగా మీరు జైళ్ళలో పెట్టి హింసించారో నాకు తెలీదు. ఎందరు తల్లులు, బిడ్డలను కోల్పోయి గోడుగోడున దుఃఖించడానికి మీరు కారకులో నాకు తెలీదు. నా దేశ మాత పరపీడనమే ఆశయమైన మిమ్ము చూచి హృదయ విదారకంగా రోదిస్తూంది. మానవత్వం కోల్పోయిన సమాజాన్ని చూసి మతిపోయి కంపిస్తూంది.

జేమ్స్:

నువ్వు చంపుతావా?

దానయ్య:

ఎందుకు చంపకూడదు? చావుకు చావేగా ప్రతీకారం? నన్ను తీసుకువెళ్ళి, మీరు పెట్టిన న్యాయస్థానాల్లో, దోషం లేనిచోట దోషాన్ని చూపి, చిత్రహింస చేసి దోషానికి, మోసానికి నన్నొక ఉదాహరణ కింద చూపి... ఉదాహరణ!!

పుల్లయ్య:

అయ్యా! ఖయిదీ గారూ — మా ఆవిడ ఏడుస్తూం దండీ! నేను లేకపోతే పసివాడు అన్నం తినడండీ!

దానయ్య:

భయపడకు. నా సోదర దేశీయుణ్ణి చంపి, ఆ మహా పాతకాన్ని నేను భరించలేను. అయినా...

పుల్లయ్య:

వెయ్యేళ్లపాటు చల్లగా బ్రతకండి, ఖయిదీగారూ!

జేమ్స్:

నువ్వు చాలా గుడ్ మాన్‌లా ఉన్నావే?

దానయ్య:

ఏమిటి? మీలో మీరే ఏదో అనుకుంటున్నారు.

జేమ్స్:

ఏం లేదు? — నువ్వు మంచివాడివి అంటున్నాను.

దానయ్య:

మీ తమ్ముడు కంటేనా?

జేమ్స్:

మై బ్రదర్! హి ఈజ్ ఏన్ ఏంజల్!

దానయ్య:

మీ తమ్ముడే, మీరంటే ఏదో తెలియని మమత, గౌరవం నాలో కలిగిస్తున్నాడు. హింస నేర్పిన దేశం నుంచి అహింస నేర్చే దేశానికి వచ్చి, తనను తాను త్యాగం చేసుకున్నాడు. గాంధీ నేర్పుతున్న పాఠం, ప్రాణానికి ప్రాణం కాదు, ప్రాణం ఇవ్వడం. మిమ్మల్ని చంపగలిగిన స్థితిలో ఉండి కూడా చంపకపోవడం! మీరు ముగ్గురు ఇక్కడే నిలబడండి. ఎవ్వరు కదలవద్దు. దయచేసి

# కొత్త కాంతి

హాల్లో ఎవ్వరు సందడి చేయవద్దు. నేను బయటికి వెళ్ళేవరకు బయటికి మాట పొక్కవద్దు!

జేమ్స్:

ఈ అవమానం నేను భరించలేను.

దానయ్య:

అట్లా ఎందుకు అనుకోవాలి. నేను మానవుణ్ణి. నువ్వు మానవుడవు. నీ ఉద్యోగధర్మం నువ్వు నిర్వహించ దలుచుకున్నావు. నా దేశం కోసం నేను పోరాడదలుచుకున్నాను. ఈ ఆటలో నాది పైచెయ్యి, ధర్మం నావైపు ఉండడం మూలాన. అయినా ఒక్కటి జ్ఞాపకం చేసుకో. ఎక్కడివాడు నీ తమ్ముడు? పుట్టిన దేశం విడిచి, జాతి మరిచి, గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తున్న అతను, నీకు, నాకు మార్గదర్శి. కాదా? అతని మంచితనం మనను మనుషులుగా తయారుచెయ్యాలి. అవునా?

*లావుపాటి మనిషి ఆ సమయంలో ఆకస్మాత్తుగా అతని చేతిలోంచి పిస్టలు లాక్కుని, జేమ్స్‌కు అందిస్తాడు. జేమ్స్ అది తీసుకుని*

జేమ్స్:

ఇప్పుడు చెప్పు? విక్టరీ ఎవరిది?

దానయ్య:

నాదే!

జేమ్స్:

వాట్?

దానయ్య:

అవును. మరణిస్తే, దేశమాత సేవలో మరణించిన భాగ్యం నాకు మిగులుతుంది. బతికి బట్టకడితే, మరల నా సోదరులను సేవించుకునే భాగ్యం నాకు కలుగుతుంది.

సింగారం

చిత్రం—ఏ.హెచ్. అప్పలరాజు (విజయనగరం-1)



పుల్లయ్య:

ప్రమాదకరమైన ప్రిజనర్, సార్! మాట్లాడకండి వాడితో.

లావుపాటి మనిషి:

నిన్ను చూసి నేను జాలిపడుతున్నాను. మెప్పుదలా కలుగుతూంది.

దానయ్య:

నిన్ను చూసి నేను జాలి పడుతున్నాను. అయ్యా!— జేమ్స్ గారూ, ఆలస్యం దేనికి? చంపదలుచుకుంటే నన్ను చంపండి. లేదా పోలీసు స్టేషనుకన్నా తీసుకు పోండి. ఇంతమంది జనం మధ్య నే నొక దయనీయమైన వస్తువుగా ఉండడం నాకు ఇష్టం లేదు. ఏం చెయ్య దలుచుకున్నారు?

జేమ్స్:

ఏం చేస్తా ననుకుంటున్నారు?

దానయ్య:

పెద్ద పులికి ఆహారం దొరికితే ఏం చేస్తుంది?

జేమ్స్:

అబ్‌సెల్యూట్లీ రాంగ్! మిమ్మల్ని వదిలిపెడుతున్నాను.

దానయ్య:

నిజంగానా?

జేమ్స్:

అవును. నా తమ్ముడి పేరు మీద నిన్ను వదిలిపెడుతున్నాను. నీలాంటి పేట్రియాట్‌ను చూసి గర్వపడుతున్నాను. గో ఎవే!

పుల్లయ్య:

దొరగారూ... దొరగారూ...

జేమ్స్:

తెలుసు, పుల్లయ్యా! నీకూ, నాకూ బహుమతి రాదనేగా నీ విచారం? దిస్ ఈజ్ గాడ్స్ వరల్డ్. అక్కడ ఉంది మనకు ప్రైజు! ఇతని తల ఖరీదు థౌజెండ్ రుపీస్. ఇతని హార్ట్‌కు ఖరీదు లేదు!

దానయ్య:

జేమ్స్‌గారూ!— మీరు నన్ను జయించారు.

జేమ్స్:

లేదు. ఇందులో విక్టరీ ప్రసక్తి లేదు. నా దేశం మీద నా కెటువంటి ప్రేమో, నీ దేశం మీద నీకూ అటువంటి ప్రేమ ఉండడంలో ఆశ్చర్యమేముంది? ఆ ప్రేమ, వరల్డ్‌కు అంతా ఒకటే! పీపుల్‌కు పీస్ కలిగించేది అదే! దేశభక్తుడుగారూ!— వెళ్లండి. ఇక్కడ వద్దు! నేను కూడా ఈ జాబ్‌కు రిజైన్ చేస్తున్నాను.

లావుపాటి మనిషి:

మరి నా మాటో?

జేమ్స్:

ఏదైనా ఇండస్ట్రీ పెట్టుకో. డబ్బిస్తాను. గవర్న

మెంట్ జాబ్ వద్దు.

లావుపాటి మనిషి:

ఎంత మంచి మనుషులు మీరు!!

దానయ్య:

జేమ్స్ గారూ! వెళ్లివస్తాను. నా జీవితానికి ఇదొక కొత్త కాంతి! నా ఆలోచనల కడలి ఈ కాంతిని చూసి పొంగిపోతున్నది! మిమ్మల్ని చూసి గర్వపడుతున్నది. మీతోనే ఉండిపోవాలని ఉవ్విళ్లూరుతున్నది. కానీ, అది అసాధ్యం. నమస్తే... మీరు క్షేమంగా ఉండాలి. మీలాంటి వారు తామరతంపరగా వృద్ధి కావాలి. నమస్తే. నమస్తే... ( వెళ్లిపోతాడు )

జేమ్స్:

ఏం పుల్లయ్యా?— అతన్ని వదిలిపెట్టినందుకు నీకు బాధగా ఉందికదూ?

పుల్లయ్య:

లేదు సార్!

జేమ్స్:

లేదూ!

పుల్లయ్య:

లేదు సార్. నేనూ ఇండియన్‌నే కదూ సార్...

జేమ్స్:

అవును. మీరు ఇండియన్స్. మేం ఫారినర్స్. అయినా మనం మానవులం. మనలో పారే రక్తం, మానవత్వం పాడే గీతం, మనసులో వెలిగే ధర్మం, దట్ ఈజ్ ఫర్ గాడ్!! ఓ గాడ్! ఈ దేశాన్ని కాపాడు, మనుషుల్ని మనుషులుగా బతకనీ! ( వెళ్లిపోతాడు )

పుల్లయ్య:

అయ్యలూ! అమ్మలూ! నేనూ వెళుతున్నాను. ఉద్యోగం కదా మరి! ఆయనకేం? ఖయిదీని పట్టుకున్నట్టే పట్టుకుని వదిలిపెట్టేశాడు. ఎవరైనా కాదంటారేమోఅని ఉద్యోగానికి రాజీనామా చేశాడు. మరి నేను చేయగలనా ఆ పని? గొర్రెలోక జీవితం!!! ( వెళ్లిపోతాడు )

ప్రయోక్త

( ప్రవేశిస్తూ ) సోదర సోదరీమణులకు నమస్కారం. ఇప్పటికి అయింది ఈనాటకం. అంతా మాయగా ఉంది; కొత్తగా ఉంది. మేం జేమ్స్‌ను చూసిన తరవాత నాటకం ఆడాలన్న ఆశ వదులుకున్నాం. మనలో కలిసిపోయిన ఆ మనిషి ఎడల గౌరవానికి చిహ్నంగా మా ప్రదర్శనాన్ని వేస్తున్నాం, నాయుదా!! ఆలోచించుకుంటున్నకొద్దీ ఆశను జయించి, ఆశయాన్నీ, మానవత్వాన్నీ ఒకటి చేసుకుని తమ జీవితంలో కొత్త కాంతిని పొందగలవాళ్లే తెలివిగలవాళ్లు అనిపిస్తోంది. జేమ్స్! నిజంగా నువ్వు ధన్యుడవు!!

(తెర) ★

# దైవభక్తి, దేశభక్తి రూపుగట్టిన ఆంధ్రరత్న



"శ్రీమద్రమా రమణ గోవిందో హరిః" అంటూ పూర్వం ఒకాయన ఉపన్యాసం మొదలుపెట్టేవాడు. హరికథలు చెప్పే దాసుగారనుకుంటున్నారేమో ఆయన? కాదు. ఆయన చాలా గొప్పవాడు. నిజంగానే రామభక్తుడు. రామదాసు అని ఆయన్ను పిలిచేవారు. ఆయన చూపులో అంతా రామమయమే. ఆయన

## చల్లా రాధాకృష్ణశర్మ

గొప్ప దేశభక్తుడు కూడా. బాగా చదువుకున్నవాడు. తెలుగులోనూ, సంస్కృతంలోనూ కమ్మని కవిత్వం చెప్పేవాడు. ఇక ఉపన్యాసం చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి. రాజకీయాలలో పాల్గొన్నాడు. జైలుశిక్ష కూడా అనుభవించాడు. హిందూ సంఘంలో ఒక మార్పు తీసుకురావాలని ప్రయత్నించాడు.



అంటరానితనం నశించాలని బోధించాడు. అలాగే మన దేశంలో చదువు చెపుతున్న తీరు కూడా మంచిది కాదన్నాడు. ఒక కొత్త విద్యా పద్ధతిని వాడుకలోకి తీసుకురావాలనుకున్నాడు. తన అభిప్రాయాలను నలుగురికీ తెలియజేశాడు. అన్నీ బాగానే ఉన్నాయి. కాని, ఆ భగవంతుడు మాత్రం చల్లని చూపు చూడలేదు. నలభయ్యవ ఏటనే ఆయనకు నూరేళ్లూ నిండాయి.

ఆయన పేరు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య. 1889 లో జూన్ 2న ఒక మధ్యతరగతి కుటుంబంలో, కృష్ణా జిల్లాలోని పెనుగంచిప్రోలు అనే గ్రామంలో పుట్టాడు. పుట్టిన మూడవ రోజునే కన్నతల్లి కాస్త కన్నుమూసింది. మూడవ ఏట తండ్రి కూడా కరువయ్యాడు. అప్పటినుంచీ పినతండ్రి కనుసన్నల్లో పెరిగి, పెద్దవాడయ్యాడు. 1928 లో జూన్ 10న గుంటూరులో కాలధర్మం చెందాడు.

మెట్రిక్యులేషన్ పరీక్ష పాసయిన తరువాత గోపాలకృష్ణయ్య తాలూకా కచ్చేరిలో గుమాస్తాగా చేరాడు. అందులో ఎంతోకాలం పని చెయ్యలేదు. ఉద్యోగం మానుకుని మళ్లీ చదువులో పడ్డాడు. గుంటూరులో ఎఫ్. ఎ. చదువుతున్న రోజుల్లో, ఆయనా మరొక స్నేహితుడూ కలిసి ఇంగ్లండుకు బయలుదేరారు. సీమ చేరుకున్నారు. ఎడిన్‌బరో విశ్వవిద్యాలయంలో చేరాడు గోపాలకృష్ణయ్య. చివరికి ఎమ్. ఎ. పట్టం పొందాడు.

సీమలో ఉన్న రోజుల్లో పెద్దలతో పరిచయం కలిగింది. వారిలో డాక్టర్ ఆనంద కుమారస్వామి అనే ఆయన ఒకడు. ఆయన గొప్ప విద్వాంసుడు. మన కళలను గురించి ఇంగ్లీషులో ఎన్నో పుస్తకాలు వ్రాశాడు. ఆయనతో కలిసి గోపాలకృష్ణయ్య సంస్కృతంలోనుంచి ఇంగ్లీషులోకి ఒక పుస్తకం అనువదించాడు. దాని పేరు అభినయదర్పణం.

సీమనుంచి తిరిగివచ్చిన తరువాత గోపాలకృష్ణయ్య మళ్లీ ఉద్యోగం చేశాడు. అయితే ఈసారి గుమాస్తా పని కాదు. ఉపాధ్యాయుడుగా చేరాడు. అదీ ఆయనకు వచ్చలేదు.